గోడల మీద రాతలకు ముగింపు పలికిన 'శేషన్'

-సంస్కరణలకు శ్రీకారం చుట్టిన కమిషనర్
-ఓటర్ ఫోటో గుర్తింపు కార్డు ఆయన ఆలోచనే

విశాలాంధ్ర - కొండాపురం : తిరునెళ్ళై నారాయణ అయ్యర్ శేషన్ అంటే ఎవరూ గుర్తుపట్టక పోవచ్చు కానీ ఎన్నికల కమిషనర్ టి.యన్. శేషన్ అంటే అందరూ ఠక్కున గుర్తుపట్టేస్తారు. 1990 లో ఆయన భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ బాధ్యతలు చేపట్టక ముందు ఎన్నికలంటే రిగ్గింగ్ , మద్యం. ఎన్నికలు వచ్చాయంటే ఇళ్ల గోడలన్నీ ఫలానా గుర్తుకే మీ ఓటు, ఫలానా అభ్యర్థిని గెలిపించండి అంటూ రాతలతో నిండిపోయేవి. ప్రశ్నించే ధైర్యం ఎవరికీ ఉండేది కాదు. ఆయన కాలంలో విడతల వారీగా ఎన్నికల నిర్వహణ, గోడలపై రాతలు, ప్రచార హోరు, ప్రచారానికి సమయం, నిర్దిష్టమైన ఖర్చులు, అభ్యర్థులు చేసే ఖర్చుపై నిఘా వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. దొంగ ఓట్లు, బూతులు ఆక్రమణ వంటి వాటికి అడ్డుకట్ట వేశారు. శేషన్ పేరు చెబితేనే పార్టీలు, నాయకులు బెంబేలెత్తిపోయేవారు. ఆయనతో తట్టుకోలేక ఏకసభ్య కమిషన్ ను కాస్త త్రిసభ్య కమిషన్ గా మార్చేశారు. ప్రస్తుతం ఫోటోతో కూడిన ఓటరు గుర్తింపు కార్డు ఆయన సంకల్పమే.

విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శనివారం 04, మే - 2024 4 పేజీలు

రాజును పార్లమెంటుకు పంపించండి

జిల్లా ప్రజలకు విశ్రాంతి ఐఏఎస్ అధికారుల విజ్ఞప్తి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నిబద్ధత నిజాయితీగల అధికారిగా జిల్లాలో పని చేయడమే కాక ఈరోజు దేశ వ్యాప్తంగా ఎన్నో రాష్ట్రాలలో అమలు చేస్తున్నటువంటి గ్రామీణ ఉపాధి హామీ పథకాలు పొదుపు సంఘాల ఏర్పాటు విషయంలో నాడు కలెక్టరుగా కృషి చేసినటువంటి కె.రాజు లాంటి వ్యక్తులు పార్లమెంటులో ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని విశ్రాంత ఐఏఎస్ అధికారిని కె.సుజాత రావు అన్నారు.ఆమె విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ పివి రమేష్‌తో కలిసి నెల్లూరులోని ఓ హోటల్లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను రాజకీయాల గురించి ప్రస్తావించడం లేదన్నారు. కేవలం ఒక ఐఏఎస్ అధికారిగా రాజు చేసినటువంటి విశేష కృషిని ఈరోజు నెల్లూరు జిల్లా ప్రజలు ముఖ్యంగా ఆదరించవలసిన సమయం వచ్చిందని ఆమె తెలిపారు. ముఖ్యంగా అక్షరాస్యత ఉద్యమం, మహిళల చే పొదుపు ఉద్యమం మద్యపాన నిషేధం లాంటి ఉద్యమాలకు నాడు నెల్లూరు జిల్లాలో ప్రాణం పోసిందంటే అది రాజు రూపొందించినటువంటి రూపకల్పనే అని చెప్పడంలో అతిశక్తి లేదు ఈరోజు మహిళలుచేపొదుపు సంఘాల గ్రూపులు ఏర్పడి తద్వారా వారు ఆర్థికంగా ఎదిగారు అంటే అందుకు నాడు రాజు రూపొందించినటువంటి రూపకల్పనే ఈరోజు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అమలు చేస్తున్నారు అదే విధంగా ఒక ఐఏఎస్ అధికారిగా ముఖ్యంగా నెల్లూరు జిల్లా అభివృద్ధికి కేంద్రంలోని ఏ శాఖ నుండి ఎట్లా నిధులు తీసుకొని రావాలో

2

అభివృద్ధి, సంక్షేమానికి మేము సిద్ధం

వలసలు వెళ్లాల్సిన పనిలేకుండా ఇక్కడే ఉపాధిసృష్టి
సోమశిల నుంచి 1.5 టిఎంసీల నీళ్లు రాళ్లపాడుకు తీసుకొస్తాం
ఎన్నికల ప్రచారంలో వేమిరెడ్డి, ఇంటూరి ఉమ్మడిహామీ
లింగసముద్రంలో రోడ్ షో సూపర్ హిట్

విశాలాంధ్ర-లింగసముద్రం :కందుకూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని, స్థానికంగానే పరిశ్రమలు, కంపెనీలు ఏర్పాటు చేసి... తద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఇక్కడే ఉపాధి ఉద్యోగాలు సృష్టించడమే తమ మొదటి లక్ష్యమని ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఉమ్మడిగా ప్రకటించారు. అప్పుడే వెనుకబడిన కందుకూరు నియోజకవర్గంలో సంపూర్ణంగా అభివృద్ధి జరిగి, వలసలు ఆగిపోతాయని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా లింగ సముద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో, శుక్రవారం మధ్యాహ్నం భారీ రోడ్ షో జరగగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ కూడా హాజరయ్యారు. పంచాయతీ పరిధిలోని వాకమళ్లవారిపాలెం నుంచి లింగసముద్రం బస్టాండ్ సెంటర్ వరకు జరిగిన రోడ్డు షో కు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. నేతలపై పూల వర్షం కురిపిస్తూ, హారతులు, గజమాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సముద్రతీరం, రైల్వేలైను, నేషనల్ హైవే ఉన్నాయన్నారు. శాశ్వత నీటివసతి కూడా ఏర్పాటు చేసుకుని ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటే అందరికీ చేతినిండా పని దొరుకుతుందన్నారు. రాబోయే కూటమి ప్రభుత్వంలో పరిశ్రమల ఏర్పాటు దిశగా ముందడుగు వేస్తామని హామీ ఇచ్చారు. లింగసముద్రం మండలంలో ప్రజాస్పందన బాగుందని సంతోషం వ్యక్తంచేస్తూ... ఇక్కడ గెలుపు పై ఎలాంటి అనుమానం లేదని, మెజారిటీ పైనే దృష్టి పెట్టి నేతలంతా పనిచేయాలని వేమిరెడ్డి పిలుపునిచ్చారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో వైజాగ్ లో భూములను దోచుకున్న విజయసాయిరెడ్డి గ్యాంగ్, ఈ ప్రాంతాన్ని కూడా పిండి చేసేందుకు వచ్చిందన్నారు. ఇక ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని, కనిగిరిలో ఆయన వెలగబెట్టిన ఘనకార్యాల గురించి ఇప్పటికే కందుకూరు ప్రజలకు అర్థమైందన్నారు. సోమశిల నుంచి మనకు రావాల్సిన ఒకటిన్నర టిఎంసీల నీటిలో అర టిఎంసీ కూడా తెచ్చుకోలేకపోయామని, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఏటా మనకు రావాల్సిన నీటిని కచ్చితంగా తీసుకొచ్చి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం జరిగేలా ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో

2

రోజురోజుకి పెరుగుతున్నఉష్ణోగ్రతలు

జాగ్రత్తలు తీసుకోండి :కలెక్టర్ హరినారాయణన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకి పెరుగుతున్న దృష్ట్యా కార్మికులు, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వివిధ దుకాణాల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులకు ఎండ తీవ్రతను బట్టి పనివేళలు నిర్ణయించాలని దుకాణాల నిర్వహకులకు సూచించారు. రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థ సూచించిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. హెల్త్ చెకప్‌లు చేయిస్తూ కార్మికుల ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నారు.అత్యవసర ఐస్ ఫ్యాక్‌లు,ఓఆర్ఎస్, ఐవి ఫ్లూయిడ్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్లు పని ప్రదేశాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం12 గంటల నుండి నాలుగు గంటల వరకు బయటకు రాకుండా ఉండాలన్నారు.ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులకు ఎండ తీవ్రతలోపనిచేసేటప్పుడుతీసుకోవలసినజాగ్రత్తలపైఅవగాహనకల్పించాలన్నారు. పని ప్రదేశాల్లో కార్మికులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా సౌకర్యం కల్పించాలన్నారు. ఎప్పుడూ తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్లినప్పుడు తల తిరుగుట, వాంతులు, అనారోగ్య సమస్యలు ఏర్పడితే వడదెబ్బగా గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు , నిమ్మరసం,కొబ్బరినీరుతాగాలన్నారు. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రాకపోతే శీతల వాతావరణం లో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓఆర్ఎస్ కలిపిననీటిని తరచూతీసుకోవాలన్నారు. బాలింతలు, చిన్నపిల్లలు,వయోవృద్ధులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయటతిరగరాదన్నారు.కార్మికులందరూ ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ఎమ్మెల్యే మాయమాటలు నమ్మితే మునిగిపోతాము
- మ్యానిఫెస్టోతో ప్రతి ఇంట సంతోషాలు
- ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపుతాను
- ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్టారెడ్డి

విశాలాంధ్ర - కావలి : రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్టారెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి రూరల్ మండలం కొత్తపల్లి, రాజువారి చింతలపాలెంలో ఆయన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.. మహిళలు హారతులు పట్టి ఆహ్వానం పలకగా, యువత పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలు వింటూ, రాబోయే టీడీపీ కూటమి ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇస్తూ, ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అరాచకాలు, దురాగతాలకు అడ్డు లేదన్నారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ధి లేదన్నారు. గ్రావెల్ దోపిడీ చేసుకొని సొమ్ము చేసుకోవడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు. అవినీతి సంపాదనతో కోట్లకు పండగలేత్తాడే కానీ పేదలను పట్టించుకోలేదన్నారు. కొత్తపల్లి చెరువులో మట్టిని అమ్ముకునే ప్రతాప్ రెడ్డి కావాలో, కొత్తపల్లి చెరువుకు నీటిని అందించగల నేను కావాలో ఆలోచించాలాన్నారు. ఎమ్మెల్యే మాయ మాటలు నమ్మితే మనల్ని నట్టేట ముంచుతాడని తెలిపారు. ఈసారి ఎమ్మెల్యే అధికారంలోకి వస్తే మీ ఆస్తులను కూడా ఆయన పేరు మీదకి మార్చుకుంటారని, అలాంటి చట్టాన్ని జగన్ ప్రభుత్వం తీసుకొని వస్తుందన్నారు. రామరాజ్యం రావాలంటే, రాముడు లాంటి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేడమే కూటమి మేనిఫెస్టో లక్ష్యమని స్పష్టం చేశారు. అధికారంలోకి రాగానే చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీపై ఉంటుందని, రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై ఉంటుందని

2

దుష్టరాజకీయాలపై యువత రాజీలేని పోరాటం

ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవంలో వక్తల ఉద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో జరుగుతున్న దుష్టరాజకీయాలపై యువత రాజీలేని పోరాటం చేయాలని వక్తలు పిలుపు నిచ్చారు .ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా సంతపేట సిపిఐ ఆఫీస్ వద్ద ఏఐవైఎఫ్ జండా ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి వి రామరాజు ఎగురవేశారు. అనంతరం రామరాజు నెల్లూరు జిల్లా ఏఐవైఎఫ్ కన్వీనర్ షేక్ మున్న. మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ ఎలక్షన్ లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా యువత ఓటు హక్కు ఉపయోగించకపోతే దుష్ట రాజ్య పాలనవస్తుందని భారతదేశంలో కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి మతశక్తులను రెచ్చగొట్టే విధంగా పాలన సాగిస్తున్నారు అదేవిధంగా మోసపూరితమైన వాగ్దానాలు చేసి అధికారం చేపట్టి మేము గాని వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలని ఇస్తామని చెప్పిన నరేంద్ర మోడీ ఇప్పుడు మోడీగ్యారెంటీ అనిచెప్పి యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని కనుక యువత ఓటు హక్కును వినియోగిస్తూ లౌకిక తత్వం సమర్థించే వారికి మాత్రమే ఓటు వేసి ఈ మతత్వ రాజకీయం చేస్తున్న వారిని వారికి మద్దతు పలుకుతున్న వారిని ఓటుతో ఓడించి అధికారం నుంచి దించవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడు నరేంద్ర మోడీ. టీడీపీతో పొత్తు జగన్మోహన్ రెడ్డి తొత్తులా వ్యవహరిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ని అదాని ప్రదేశంగా మార్చడానికి ఉన్న పరిశ్రమలన్నీ అమ్మేస్తూ మొత్తం ఆదానికి అంటగట్టాలని ప్రయత్నిస్తున్నాడన్నారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ యువత గంజాయి మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారు. మత్తుపదార్థాలు వైజాగ్ పోర్ట్‌లో నుంచి టన్నుల కొద్ది పట్టుకున్నారు.దీనిపైన టిడిపి గానీ జనసేన గానీ వైసీపీ గాని మాట్లాడకపోవడంలో వీరికి యువత పట్ల ఎంత బాధ్యత ఉన్నదో అర్థమవుతుందన్నారు. వీరు కేవలం ఆదానికి

2

రాజును పార్లమెంటుకు పంపించండి

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిన వ్యక్తి కి రాజు అని అటువంటి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన బాధ్యత నెల్లూరు జిల్లా ప్రజానీకం పైన ఉన్నదని ఆమె ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా ప్రజానీకానికి రాజుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.మరో విశ్రాంత అధికారి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ నెల్లూరులో పోటీ చేస్తున్నటువంటి కోటీశ్వరుల మధ్య సామాన్యుడిగా పోటీ చేస్తున్నటువంటి కె రాజు ఈరోజు ఎంతో మంది ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన వారు ఆర్థికంగా బలపడేందుకు ఎన్నో చట్టాలను రూపొందించడంలో కే రాజు విశేష కృషి చేశారని అటువంటి రాజును పార్లమెంట్కు పంపించ వలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ విషయాన్ని నెల్లూరు జిల్లా ప్రజానీకం దృష్టిలో పెట్టుకొని కే రాజును పార్లమెంటుకు పంపించవలసిందిగా ఒక విశ్రాంతి ఐఏఎస్ అధికారిగా నెల్లూరు జిల్లా ప్రజానీకాన్ని కోరుతున్నానని ఆయన అన్నారు.

యువత రాజీలేని పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

అంబానీకి కొమ్ము కాస్త రాష్ట్రాన్ని అమ్మేయడానికి రాజకీయాల్లో కొనసాగుతున్నారు యువత ఇప్పుడైనా మేల్కొని అధిక సంఖ్యలో ఓటింగ్కు పాల్గొని ఎక్కువ శాతం ఓటింగ్ జరిగితే ఈ కుల మతాలలను రెచ్చగొట్టే రాజకీయ నాయకులను తరిమికొట్టే విధంగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అలా చేసిన రోజే యువతకి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ విషయాన్ని వి దృష్టిలో పెట్టుకొని ఈనెల 13వ తేదీ జరుగుతున్నటువంటి ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి భారతదేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని లౌకికవాదాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నీటి యువత పైన ఉన్నదన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు షేక్ షానవాజ్ ఏఐవైఎఫ్ నాయకులు సర్దార్ బాదుల్లా సాబ్ భాష షాజహాన్ షబ్బీర్ సాబ్జాన్ గౌస్ బాషా మస్తాన్ బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి మేము సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఉందని, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇద్దరు అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.నియోజకవర్గ బిజెపి సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు, నియోజకవర్గ టిడిపి ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, మాజీ ఎంపీపీ కల్పన, లింగసముద్రం టిడిపి అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు అంగులూరి నరసింహారావు, జనసేన నియోజకవర్గ నాయకులు దేవళ్ళ భాస్కర్, పార్టీ నాయకులు కొట్టే నారాయణ, కొణిదల శ్రీనివాసులు, బింకం నాగేంద్ర, బిజెపి నాయకులు మట్లే ఏడుకొండలు, ఇంకా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. గ్రామాల్లోకి మాయ మాటలు మోసపూరిత వాగ్దానాలతో వస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డితో, వైసీపీ నాయకులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందిచడం జరుగుతుందన్నారు. స్కూల్కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 అందిస్తారని, ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం ఇస్తారని, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ. 1,500 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4 వేల పింఛను ఇస్తామన్నారు. పెంచిన పింఛన్లను ఏప్రిల్ నుంచి పరిశీలించి జూన్లో పెంచిన పింఛన్లను అందజేస్తామన్నారు. ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, పొన్నగంటి రవీంద్ర, జనసేన నాయకులు తిరుపతి స్వామి, బీజేపీ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి-కలెక్టర్

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: ఎన్నికల్లో పొరపాట్లు జరగకుండా సజావుగా ఎన్నికలు నిర్వహించా లని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. బుధవారం స్థానిక డీ.కె .డబ్ల్యూ. గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో పోలింగ్ అధికారులకు, సహాయ పోలింగ్ అధికారులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు, వి.వి ప్యాడ్స్ నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నెల్లూరు రూరల్ మండలం కనపర్తిపాడు లోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న నెల్లూరు రూరల్, నెల్లూరు సిటీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ల కమిషనింగ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అక్కడ ఉన్న స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ హాల్ లను ఆయన పరిశీలించారు. అనంతరం నెల్లూరుప్రభుత్వపాలిటెక్నిక్కళాశాలల జరుచున్న కోవూరు నియోజకవర్గానికి సంబంధించిన ఎలక్ట్రానిక్ఓటింగ్ మిషన్స్,వి.వి.ప్యాడ్స్ కమిషనింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వెంకటేశ్వరపురం వద్ద ఉన్న ఎస్.ఎస్.టి చెక్ పోస్ట్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, తదితరులు పాల్గొన్నారు.

చెప్పులు కుట్టిన చేతులే చరిత్ర తిరగ రాస్తాం- ఎమ్మార్పీఎస్ రంగయ్య

విశాలాంధ్ర-రాపూరు: ఎస్సి వర్గీకరణ జరగాలంటె ఎన్డీయె కూటమి అభ్య ర్థులను గెలిపించుకోవాలని, చెప్పు లు కుట్టిన చెతులే తిరగ రాస్తాయని ఎంఆర్ పి ఎస్ జిల్లా అదికార ప్రతి నిధి గోవింద రంగయ్య తెలియజెసారు.రాపూరుమండలంలోని కండలే రు డ్యామ్ ఆదురుపల్లి గ్రామంలో ఎ మ్మార్పీఎస్ కార్యకర్తలతో సమావేశ మైన, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవింద రంగయ్య మాదిగ మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ జర గాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థి, కురుగొండ్ల రామకృష్ణ ను సైకిల్ గు ర్తుపై తిరుపతి ఎంపీ బిజెపి అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ ను కమ లం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్య ధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్లలో నిరంతర విద్యుత్కు చర్యలు :వివిజయన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విద్యుత్ భవన్ లో శుక్రవారం జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌం ట్స్ ఆఫీసర్స్తో టెలి కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా సూపరిం టెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని పోలింగ్ బూత్లలో నిరంతర విద్యుత్ను అందించే విధంగా అందరు సిద్ధంగా ఉండా లని తెలిపారు. సరఫరా విషయంలో ఎటువంటి చిన్న సమస్య కూడ రాకూడదని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాలుఉన్న 33కె. వి.11 కె.వి.ఫీడర్స్ ను పెట్రోలింగ్ చేసుకోవాలని, ట్రాన్స్ఫార్మర్స్ ఎర్థింగ్, ఫ్యూజ్లు చెక్ చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్క అధికారి సిబ్బంది హెడ్ క్వార్టర్స్లోనే ఉండాలని ఆదేశిం చారు.ఉమ్మడి జిల్లాలలో కొన్ని ఏరియా లలో స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటు చేస్తున్నారని సంబంధిత అధికారులు ఎలక్షన్ నోడల్ ఆఫీసర్స్ తో సమన్మయం చేసుకుని స్ట్రాంగ్ రూమ్స్ కు నిరంతర విద్యుత్ అందించాలని తెలిపారు.ప్రతి సెక్షన్ ఆఫీసర్ వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ ను సరఫరా చేయుటకు యాక్షన్ ప్లాన్ రెడీచేసుకుని ఉండాలన్నారు. ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రం వద్ద స్టాఫ్ ఉండేవిధంగా యాక్షన్ ప్లాన్ చేసుకోవాలని తెలిపారు.బిల్లింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తిచేసే విధంగా సంబంధిత సెక్షన్ ఆఫీసర్స్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ మానిటరింగ్ చేస్తూ ఉండలని తెలిపారు. బిల్లింగ్ మొత్తం ఐఆర్ డిఏ బిల్లింగ్ జరగాలని ఒక్క సర్వీసు కూడ మ్యానువల్ బిల్లింగ్ జరగకూడదని తెలిపారు. జిఐఎస్ సర్వే ఇంకొద్దిగా మిగిలి ఉందని వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నది కావున వినియోగదారులు రెవెన్యూ కార్యాలయలకు వచ్చి విద్యుత్ బిల్లులు చెల్లించుట కష్టంగా ఉంటుంది కాబట్టి డిజిటల్ చెల్లింపులు చేయవచ్చని ఫోన్ పే ,గూగుల్ పే, ఎస్పీడీసీఎల్ యాప్ తదితర యాప్ ల ద్వార ఇంటి వద్ద నుండే చెల్లించవచ్చని ఇది చాలా సులభతరం అని తెలిపారు. రెవిన్యూ వసూళ్లను పెంచాలని, బిల్లులు కట్టని సర్వీసులకు సర ఫరా నిలిపివేయాలని తెలిపారు. కాలిపోయిననియంత్రికలను జాప్యం లేకుండా తక్షణమే మరమ్మత్తులు చేసి అందచేయాలని తెలిపారు.

సాగరంలో హెూరాహెూరీగా వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-అనంతసాగరం: కూటమి పేరుతో చంద్రబాబు గత 2014 ఎన్నికల్లో చెప్పిన దొంగహామీలను గుర్తుచేస్తూ ఆయన చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తూ శుక్రవారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చెల్లెలు మేకపాటి నిరూపమా స్థానిక మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం హెూరెత్తించారు. మళ్లీ సంక్షేమ అభివృద్ధి కోసం సీఎం జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల సీనియర్ నాయకులు బట్రెడ్డి జనార్దన్ రెడ్డి, రవీంద్రారెడ్డి అన్నారు. ప్రతి సామాన్యుడిని అక్కున చేర్చుకునే మేకపాటి విక్రం రెడ్డి తోనే మన ఆత్మకూరు సంపూర్ణ అభివృద్ధి చెందుతుందని, జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా విజయసాయి రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని మేకపాటి నిరూపమా ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల ఎంపీపీ సంపూర్ణమ్మ, ఉప ఎంపీపీ అల్లంపాటి సుధాకర్ రెడ్డి,, సర్పంచ్ శోభ, ఎస్ పేట మండలం ఎంపీపీ సునీతమ్మ, వైసీపీ నాయకులు బట్రేడ్డి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాగేందర్ రెడ్డి, కరిమ్ మొహిద్దీన్, యువ నాయకుడు ఖాజా, మహిళా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీ ఇంటింటా ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఎన్నికల తేదీ సమీపిస్తుండడంతో మండలంలోని పంచాయతీలలో వైసిపి నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచార నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండలంలోని ఈపూర్ పంచాయతీలో స్థానిక నాయకులు అనంతరాజు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఇన్నిటి ప్రచార నిర్వహించారు. మంత్రి ఈపూరు గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారని, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయంటే ఇంటింటికి వెళ్లి ప్రచారంలో భాగంగా తెలుసుకుని రమ్మని మంత్రి ఇంటింటి ప్రచారం కానీ తమను పంపాడు అని వేణుగోపాలరావు ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ వీర రాఘవయ్య, ఉప సర్పంచ్ మాజీ నెట్రంబాక నాగేశ్వరరావు, మురళి, తీపలపూడి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. దొరువు లపాలెం పంచాయతీలో స్థానిక వైసీపీ నాయకులు దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి, దువ్వూరు తేజ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పరిధిలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూపించి ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలంటూకరపత్రాలు పంచారు.

FORMAT C-1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the Judgment Dated 25 September 2018 of Hon ble Supreme Court in WP (Civil) No 536 of 2011 (Public Interest Foundation &Ors Vs Union of India & Anr)

Name and address of candidate :- **UNNAM RADHAMMA, W/O. SUBBARAMAIAH**

Name of political party: **INDEPENDENT**

(Independent candidates should write "Independent here)

Name of Election: **ASSEMBLY**

*Name of Constituency: **109 - KANDUKUR ASSEMBLY**

I **UNNAM RADHAMMA, W/O. SUBBARAMAIAH** (Name of candidate) a candidate for the abovementioned election declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and Dated.	Status of Cases	Section (s) of Acts concerned and brief description of offence(s)
01)	NOT APPLICABLE	220/2020 of Kandukur Town PS	Charge Sheet not filed	Sections 306 r/w 34 of IPC Suicide

(B) Details about cases of conviction for criminal offences:

Sl. No.	Name of Court & Date (s) of Order (s)	Description of offence(s) & Punishment imposed	Maximum Punishment imposed
NIL	NIL	NIL	NIL

Sd/-
UNNAM RADHAMMA
M L A CONTESTING CANDIDATE, INDEPENDENT
109-KANDUKUR ASSEMBLY - AP ELECTIONS- 2024

బిసిల ఐక్యత చాటి చెప్పండి. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాజ్యాధికారంలో భాగ స్వామ్యం కల్పించడం ద్వార మాత్రమే సామాజిక సమ తూకం సాధ్యమనిబలహీన వర్గాలకుస్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన రాజకీయ పార్టీ ఈ దేశంలో ఏదైనా వుందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీయే నన్నారు. కోవూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రశాంతి రెడ్డి అధ్యక్షతన కోవూరు మండలం లేగుంటపాడులోని విపిఆర్ క్యాంప్ కార్యాలయంలోజరిగిన జయహోబిసి బహుజనుల సమార శంఖారావం సభకు నియోజకవర్గ వ్యాప్తంగా బలహీన వర్గాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి సంబంధించి అమలు చేయాల్సిన వ్యూహాల పై చర్చించారు. కేవలం ఓట్ల కోసంబిసి జపం చేస్తున్న పార్టీలను నమ్మిమోస పోవద్దని హితవు పలికారు.రానున్నఎన్నికలలోబిసిలు సంఘటితమై బిసిల క్షేమంకోరేతెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. కోవూరు నియోజకవర్గం నుంచి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేగా అభ్యర్థినైన నన్ను నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి బిసిల ఐక్యత చాటి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

జోరందుకున్న టిడిపి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-అనంత సాగరం : స్థానిక మండల కేంద్రంలో శుక్రవారం మండల టిడిపి అధ్యక్షురాలు మునగపాటి సునీత ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోవాలంటే అనుభవమున్న నాయకుడు చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని, ఎంపీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అనంతసాగరం ఎంపీటీసీ రాపూరు బుజ్జమ్మ, మైనార్టీ నాయకులు ఖాసిం భాషా, నరసారెడ్డి, యువ నాయకుడు స్టార్ ఖాజామొద్దీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి - బాజి రెడ్డి

విశాలాంధ్ర-ఉలవపాడు :స్థానిక సంస్థల ఎన్నికల నేపద్యంలో ఎలాంటి చెదురుమదురు సంఘటనలు అల్లర్లు జరగకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఓటరు స్వేచ్ఛ గా తన ఓటు హక్కును వినియోగించుకునేలా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ శాఖ అన్ని చర్యలు చెప్పటిందని ఉలవపాడు ఎస్ ఐ బాజి రెడ్డి తెలిపారు.అలాగే నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు సైతం ఎన్నికల నియమావళి కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు.మండల పరిధిలోని పలు పంచాయతీలలో పోలీస్ కవాతు నిర్వహించారు.

పేదల కోసం టిడిపి మేనిఫెస్టో

విశాలాంధ్ర-ముత్తుకూరు : పేద, దళిత, రైతుల సంక్షేమానికి ఊతమిచ్చే విధంగా టీడీపీ మేనిఫెస్టో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టారని టిడిపి సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని నారికేల్లపల్లి పంచాయతీ పరిధిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో పేదలకు అనుకూలమైన మేనిఫెస్టో చేయలేదన్నారు. చంద్రబాబు నాయుడు పేదలు, మహిళల కోసం సూపర్ సిక్స్ పథకాలను ఏర్పాటు చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తన తండ్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు ప ల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, నాయకులు ముని రెడ్డిఅబ్బా రెడ్డి శ్రీకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సురేష్, వెంకటసుబ్బారెడ్డి, సాయి కుమార్ రెడ్డి, శేఖర్ , నవీన్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర -మర్రిపాడు :సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తి చేయాలన్న ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా ఆనం రామనారాయణ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. మర్రిపాడు మండల పరిధిలోని పడమటి నాయుడు పల్లి గ్రామంలో టీడీపీ నాయకులు పడచల శ్రీనివాసులు, భాజపా అధ్యక్షులు మస్తాన్, జనసేన జిల్లా కన్వీనర్ పవన్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటా అవగాహన ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ ప్రజల కష్టాలు తీరడంతో పాటు రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే తెదేపా అధికారంలోకి రావాలని తెదేపా నాయకుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించామన్నారు.

ఉదయగిరిలో పలు కుటుంబాలు టిడిపిలో చేరిక

08

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన పలు కుటుంబాల వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇందిరానగర్ అరుంధతి వాడ సినిమా హాల్ సెంటర్ యూనియన్ రోడ్ మార్కెట్ వీధి రోజ్ దర్ విధులలో ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరో మారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలన్నారు. మొదటిగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెదేపా నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఆర్యవైశ్య నాయకులు గూడూరు వెంకటేశ్వరరావు గృహంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ కాకర్ల సురేష్ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామిరెడ్డి పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ మన్నేటి వెంకటరెడ్డి లు తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరానగర్ కాలనీలో ఉన్నప్పటికీ మా బాగోగుల గురించి ఇప్పటివరకు ఎవరు పట్టించుకోలేదని కాకర్ల సురేష్ మీద నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. మా సమస్యలు నేరుగా సురేష్ అన్నకు తెలుపుతామని వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే అయిన తర్వాత కృషి చేయాలి అన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న గానుగ పెంట ఓబుల్ రెడ్డి మలిశెట్టి వెంకటేశ్వర్లు గడ్డం వెంకటేశ్వర్లు జల్సా తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

చుండి గ్రామంలో తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని చుండి గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన పలువురు శుక్రవారం కందుకూరు టీడీపీ కార్యాలయంలో ఇంటూరి నాగేశ్వరరావు, పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. చొప్పర బ్రహ్మయ్య వలంటీర్, చొప్పర నాగరాజు, చొప్పర రవణయ్య, చొప్పర సాంబయ్య,చొప్పర గురవయ్య, చొప్పర మాదవ, ఇరుపని అనిల్, ఇరుపని కళ్యాణ్, ఇరుపని చిరంజీవి, ఇరుపని ఏడుకొండలు, ముతకని మల్లికార్జున, బోడా పాపయ్య, చొప్పర బ్రహ్మయ్య, చెరువుపల్లి మల్లికార్జున, ఇరుపని బ్రహ్మయ్య, కళ్ళగుంట అంకయ్య తదితరులు పార్టీలో చేరారు.

పంచాయతీ బూత్‌లలో వైసీపీ బలోపేతం-పాపకన్ను

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని పంచాయతీలకు సంబం దించిన బూత్ లలోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై పంచాయతీ స్థానిక నాయకులతో రాపూరు మండల వైసీపీ అద్యక్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి సమావేశాలు నిర్వహించారు. ఎంవి పురం పంచా యతీ బూత్ 94 లో నాయకులు యం.విజయకుమార్,యం. జగదీష్, అంకయ్య, కోటయ్య, కామాక్షయ్య జోరెపల్లి పంచాయతీ బూత్‌లు 81, 83, 84 లో జోరెపల్లి నాయకులు రాఘవ రెడ్డితో నెల్లెపల్లి పంచాయతీ బూత్ 57, 58 స్థానిక నాయకులు గెడ్డం రమణారెడ్డి, గెడ్డం శ్రీధర్ రెడ్డి, గెడ్డం అమర్నాథ్ రెడ్డి, అందెన మనోహరెడ్డి, అందెన వెంకటేశ్వర్లు రెడ్డి, వెన్నుపూస ప్రసాద్ రెడ్డి, మొండి బొయిన అలంకారాలు, అందేన వేంకట రమణారెడ్డి, గెడ్డం రమణారెడ్డిలు పాల్గొన్నారు.

స్థానిక నేతలతో టిడిపి నేత చెన్ను,దందొలు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలో నుంచి పంచాయతీ పరిదిలొ టిడిపి బోలోపెతం కోసం రాపూరు మండల తెలుగు దేశం పార్టీ నేతలు పుణ్యక్షేత్రమైన పెంచలకోన దెవస్థాన పాలకవర్గ మాజీ చెర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి,మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సయాద్,మాజీ ఎంపిపి ఇసళ్ళ సూర్యప్రకాష్ యాదవ్,రాపూరు పట్టణ టిడిపి అధ్యక్షులు ఏదోటి కోటీశ్వరనాయుడు,ఆకలి వలస సర్పంచ్ చెన్ను పెంచలరెడ్డి, సమయం ప్రసాదు, ఏపూరు రమణా రెడ్డి,ఎల్లయ్యలు మండలంలోని గరిమెన పెంట పంచాయతీ స్థానిక నాయకులతో కలిసి తెలుగు దేశం పార్టీ అభ్యు నతికి కలిసికట్టుగా పనిచెయాలన్నారు.

కొండాపురం మండలంలో పలువురు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-కొండాపురం : కొండాపురం మండలంలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. చింతల దేవి గ్రామానికి చెందిన 100 కుటుంబాలు వైసీపీను వీడి టిడిపి పార్టీలో చేరారు. మండల కన్వీనర్ ఎం ఓంకారం సూచనలు మేరకు జిల్లా అధికార ప్రతినిధి యారం కృష్ణయ్య మాజీ జెడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరు వెంకటాద్రి పోలినేని రమేష్‌ల ఆధ్వర్యంలో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాలకు విశేష సేవలు అందిస్తున్న కాకర్ల సురేష్ వెంట నడవాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్ గెలుపుకు కృషి చేస్తామన్నారు.

వృద్ధులకు, వికలాంగులకు ఇంటివద్దనే ఓటు

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: భారత ఎన్నికలసంఘంమార్గదర్శకాలమేరకు 85సంవత్సరాలపై బడినవృద్ధులకు, వికలాంగులకు ఇంటివద్దనేఓటు హక్కుకల్పించేప్రక్రియ జిలాలో ప్రారంభమైంది.శుక్రవారంకోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో అనారోగ్యంతో మంచంపై వున్నఓవృద్ధుడిఇంటి వద్దకు వెళ్లిఓటు సేకరించారు. జిల్లారెవెన్యూఅధికారి లవన్న,రెవెన్యూ అధికారుల సమక్షంలో ఓటు సేకరించారు. జిల్లాలోఇంటివద్దనే ఓటువేసేందుకు అంగీకరించిన మొత్తం 1712 మంది వికలాంగులు, వయో వృద్ధుల నుంచి ఈ ఓట్లుసేకరించనున్నారు.ఈ నెల 5వ తేదీ వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ జరుగుతుంది.

ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద చలి వేంద్రం

విశాలాంధ్ర-గుడ్లూరు :మండలంలోని చెమిడిదపాడు గ్రామ బస్టాండు వద్ద పంచ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శుక్రవారం ఉదయం చలివేంద్రం ప్రారంభించారు.హనుమాన్ దీక్షా గురుస్వామి హనుమత్ ప్రసాద్ చేతుల మీదుగా చలి వేంద్రం ప్రారంభం అయింది. గుడ్లూరు కు చెందిన విజయ జ్యుయలరి వర్క్స్, రామభక్త భవిష్యత్ బ్రహ్మ పంచముఖ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా గురుస్వామి హనుమత్ ప్రసాద్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో భక్తులు చాలీసా పారాయణం చేసి ఒకసారి శ్రీరామ నామం పలికి ఒక ఇటుక పై రామ అని రాశి ఇచ్చిన ఇటుక మాత్రమే ఆలయ నిర్మాణానికి రామ నామ ధ్యాన మందిరం నిర్మాణానికి ఉపయోగించనున్నట్టు తెలిపారు. అందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం భక్తుల వద్ద నుంచి శ్రీరామ నామం ఇటుకలను సేకరించే ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. భక్తులు అందరూ ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చలి వేంద్రం వితరణ దాత విజయ జ్యుయలర్స్ వర్క్స్ (గుడ్లూరు) రామకృష్ణ, ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు, గాయత్రి, వర్ధినేని తిరుమల రావు, అజయ్ బాబు, పార్ధ సారథి,కారసాల శ్రీనివాసులు, ఎయిర్ టెల్ చిన్న,నారాయణ, టి,బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

శివారెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర-అనంత సాగరం : చంద్ర బాబును పట్టాభిషేకం చేయడమే లక్ష్యంగా స్థానిక మండల కేంద్రంలో మండల టిడిపి సీనియర్ నాయకులు శివారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అప్పారావుపాలెంలోని ఆనం రామనారాయణ రెడ్డి గెస్ట్హౌస్‌లో 30 కుటుంబాలు ఆనం సమక్షంలో పలువురు పశువు తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కండువాలు కప్పి ఆనం పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆనం రామా నారాయణ రెడ్డి మాట్లాడుతూ నిజాయితీ కలిగి అనుభవం ఉన్న చంద్ర బాబు నాయకత్వాన్ని బలపరిచేందుకు, రాష్ట్ర భవిష్యత్తు కోసం, సంక్షేమ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ టిడిపి గెలుపు కోసం సైనికుడిగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు వికేపాడు మధు సూదన్ రెడ్డి, వెంకటరమణా రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

విశాలాంధ్ర- ఓలేటివారిపాలెం : ఓలేటివారిపాలెం మండలం అంక భూపాలపురం గ్రామం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి అంక భూపాలపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెంచు శ్రీనివాసులు బక్క మంతల.మాల్యాద్రి పంది లక్ష్మీనారాయణ బిల్డర్ చెంచు శ్రీనివాసులు ఆధ్వర్యంలో 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో నల్లబోతుల వెంకటేశ్వర్లు ఇరపని లక్ష్మీనారాయణ అంకయ్య నారాయణ బాల సింగయ్య మాధవ నరసింహా రావు మాల్యాద్రి రత్తయ్య మధు విజయ ముతకని బద్రీనాథ్ తదితరులు ఉన్నారు.

వీరంపల్లిలో సోమిరెడ్డికి బ్రహ్మరథం

విశాలాంధ్ర-మనుబోలు:మనుబోలు మండలం వీరంపల్లిలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గురువారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో గడపగడపకు తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుందని చేశారు. సర్వేపల్లిలో అరాచకం విధ్వంసం తప్ప అభివృద్ధి శూన్యమని విమ ర్శించారు. కల్తీ మద్యం తాగి ప్రజలు ప్రాణం మీదికి తెచ్చుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బండేపల్లి కాలువ పనులు నిలిపేసిన కాకాని మండలంలో ఓట్లు అడుగుతూ తిరుగు తున్నారని విమర్శించారు. తెలుగుదేశం మేనిఫెస్టో అద్భుతంగా ఉందని ప్రజలు తెలుగుదేశం వైపు చూస్తున్నారన్నారు. మోడిపోయిన వెంకటరామయ్య ఆధ్వర్యంలో 10 మంది టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో పొట్టేళ్ల ప్రసాద్, రామకృష్ణ, రఘు రామయ్య,సుమన్ నాయుడు, రవీంద్రారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రవి, సుందరం సురేష బోయిరాజు మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లౌకికత్వాన్ని కాపాడడమే జాకీర్ హుస్సేన్‌కు నిజమైన నివాళి - ఆవాజ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నేటి పరిస్థితుల్లో దేశసమగ్రత, సార్వభౌమత్యం, లౌకికత్వాన్ని కాపాడడం డాక్టర్ జాకీర్ హుస్సేన్ కి ఇచ్చే ఘనమైన నివాళి అని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ తెలిపారు. శుక్రవారం డాక్టర్ జాకీర్ హుస్సేన్ 55 వర్ధంతి సందర్భంగా నగరంలోని వెంకటేశ్వర వద్ద ఉన్న ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్ రషీద్ మాట్లాడుతూ డాక్టర్ జాకీర్ హుస్సేన్ స్వతంత్ర కోసం గాంధీ, నెహ్రూ వంటి స్వతంత్ర సమరయోధులతో కలిసి బ్రిటిష్ వారిని శక్తి వంచన లేకుండా కులమతాలకు అతీతంగా పోరాటం చేశారని స్వాతంత్రం తరువాత ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి మూడవ రాష్ట్రపతిగా పనిచేస్తూ ఆయన మరణించారని అటువంటి వ్యక్తి నీ యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో లౌకికత్వాన్ని కాపాడే విధంగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్ షబ్బీర్ షేక్ సయ్యద్ రహమతుల్లా, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

మామిడి దుకాణం లోకి దూసుకెళ్లిన లారీ

విశాలాంధ్ర - ఉలవపాడు :మండల కేంద్రమైన ఉలవపాడు జాతీయ రహదారిపై ఏర్పాటు చేసుకున్న మామిడి దుకాణం లోకి లారీ దూసుకుపోయింది. ఈ ఘటన లో దాన్యాసి కొండమ్మ మృతి చెందగా ఒకరికి గాయాలు అయ్యాయి. రోడ్ కి ఇరువైపులా దుకాణాలు ఏర్పటు చేయడం తో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిని పర్యవేక్షించాలిసిన జాతీయ రహదారి ప్రయవేక్షణ సంస్థ మామూళ్ల మత్తులో నిబంధనలు తుంగలో తొక్కి దుకాణాలు కు అనుమతులు ఇవ్వడం తో ప్రతి ఏటా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి తగు జాగర్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

ఆరుసార్లు గెలిచిన ఎమ్మెల్యే శ్మశాన వాటికలు కూడా కట్టించలేరా.?

కోవూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూటి ప్రశ్న

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు : కోట్లాది రూపాయల ప్రజాధనం దోచుకున్న ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఊరికో స్మశాన వాటిక కట్టి వున్నా పాప ప్రాయశ్చితం చేసుకునే అవకాశం ఉండేదన్నారు కోవూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని 3,4,5, వార్డులలో ఎన్నికల ప్రచారంలో ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రజల కనీస అవసరాలు పట్టించుకోని ప్రసన్నను ఆరు సార్లు ఎలా గెలించారని ప్రశ్నించారు. బుచ్చి పట్టణంలోని అంబేద్కర్ నగర్ హరిజనవాడలో అంగన్‌వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామీయిచ్చారు. జలజీవన్ పథకం ద్వారా అంబెద్కర్ నగర్ ప్రాంతంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి పైప్ లైన్ ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందిస్తామన్నారు. బుచ్చి పట్టణంలోని గూడపల్లి కాలువ పూడిక తీయించి రివీట్మెంట్ వాల్ అలాగే పీర్ల కాలువపై కల్వర్టు నిర్మిస్తామన్నారు. పల్లెపాలెం ప్రాంతంలో వున్న ప్రాథమిక పాఠశాలను హైస్కూల్ స్థాయికి అప్ గ్రేడ్ చేస్తామన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారాలతో ఇఫ్కో కిసాన్ సెజ్ షుగర్ ఫ్యాక్టరీలను పారిశ్రామిక వాడలుగా మార్చి కోవూరు నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. స్తంభించి పోయిన రాష్టాభివృద్ధిని గాడిలో పెట్టే శక్తి సామర్థ్యాలు చంద్రబాబుకే వున్నాయన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం యివ్వాలని ఓటర్లకు మనవి చేశారు. బడుగు బల హీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచే టీడీపీ అధికారంలోకొస్తే పేదల జీవితాల్లో వెలుగులు నింపే సంక్షేమ పథకాలు అమలు అవుతాయన్నారు. పేదల జీవితాల్లో వెలుగునింపేందుకు మన నాయకులు చంద్రబాబు నాయుడు బాబు షూరిటీ భవిషత్తు గ్యారెంటీ అనేసంక్షేమ పథకాల ప్యాకెజ్ రూపొందించారన్నారు. మీరందరు సైకిల్ గుర్తు పై కోవూరు ఎమ్మెల్యేగా తనను ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి వలసిందిగా విజ్ఞప్తి చేశారు.

టిడిపి నుంచి వైసీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనపై అపార నమ్మకంతో పార్టీ జెండాను మోసేందుకు వైఎస్సార్సీపీలో చేరుతున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందని పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయ సాయిరెడ్డి అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం, సీతారామపురం మండలంలో టిడిపికి చెందిన నాయకులు చేజర్ల సుబ్బారెడ్డి సహా పార్టీలో చేరిన పలువురికి శుక్రవారం విజయసాయిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన పార్టీలోకి సాదరంగాఆహ్వానించారు. వారితోపాటు సిటి నియోజకవర్గం 51వ డివిజన్ లో టిడిపి, వామపక్ష పార్టీలలో పని చేసిన 50 కుటుంబాలు పార్టీ జిల్లా ఎస్సీ విభాగ అధ్యక్షుడు పందిటికామరాజుతో పాటు వైసీపీలో చేరారు.

చంద్రబాబు మేనిఫెస్టో నమ్మొద్దు :కాకాణి

విశాలాంధ్ర -మనుబోలు: చంద్రబాబు మేనిఫెస్టో నమ్మవద్దని వ్యవసాయ శాఖ మంత్రి కాకణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. మనుబోలు మండలంలో గురువారం. పేడూరు పాలెం, బద్దెవోలు, అక్కంపేట, మడమనూరు, నాలుగు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఏడెం మల్లికార్జున్ రెడ్డి మడమనూరులో, ప్రదీప్ రెడ్డి ,రామచంద్రారెడ్డి, జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో పూల వర్షం బాణాసంచా మేళ తాళాలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాకాని మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 90 శాతం నెరవేర్చిందని గుర్తు చేశారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు విస్మరించారని విమర్శించారు. 2014లో మూడు పార్టీల ఓటమి కలిసి ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి మంచి జరిగితేనే తమకు అండగా నిలవాలని ధైర్యంగా చెప్పే ఏకైక ముఖ్యమంత్రి అని అన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు సర్వేపల్లి కి సోమిరెడ్డి చెప్పుకునే అభివృద్ధి పని ఒకటైన చేశారా అని విమర్శించారు. చంద్రబాబు సోమిరెడ్డి మాటలు నమ్మవద్దని కోరారు. తన హయాంలో జానెడు మట్టి లేకుండా నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు చేశానన్నారు. ప్రజలు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డికి సర్వేపల్లిలో తనను మరోసారి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. అక్కంపేటలో సర్పంచ్ జాంబవతమ్మ కాకానుకు పూలమాలు వేసి ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, దాసరి భాస్కర్ గౌడ్, మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బద్దెవోలు సర్పంచ్ శశి కుమార్ రెడ్డి, మన్నెమాల సుధీర్ రెడ్డి, బాలకృష్ణయ్య, అంబటి శ్రీనివాసులు రెడ్డి, శ్రీహరి రెడ్డి, దండు అమర్నాథ్ రెడ్డి, అంబటి సతీష్ రెడ్డి, గుండాల ఆదినారాయణ, వినోద్, చెంచయ్య ,ధనుంజయ రెడ్డి, తిన్నిలపూడి చంద్రమోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి, నాగూర్ భాష, కసుమూరు పెంచలయ్య, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కీలక నేత గ్యాస్ కొండయ్య టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఎన్నికలు దగ్గరకు వచ్చేకొద్ది, కందుకూరులో వైసీపీకి షాక్ లు మీద షాక్ లు తగులుతున్నాయి. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ వైఖరి నచ్చక, వైసిపి అధికార పార్టీ కీలక నేతలు తెలుగుదేశం గూటికి చేరుతున్నారు. తాజాగా కందుకూరు పట్టణానికి చెందిన వైసిపి రాష్ట్ర నాయకులు కొల్లూరి కొండయ్య (గ్యాస్ కొండయ్య), పట్టణ యూత్ అధ్యక్షుడు వాకా రాజారెడ్డి, మాజీ కౌన్సిలర్ పొడపాటి నాగేశ్వరరావు, వలేటివారిపాలెం మండల మాజీ అధ్యక్షులు దామా ప్రవీణ్, మహిళానేత గుండ్లపాలెం సుజాత, కల్లూరి శ్రీను చంద్రమౌళి సహ 70కి పైగా కుటుంబాల వారు వైసీపీకి గుడ్ బై చెప్పేశారు. ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. నాన్ లోకల్ అయిన బుర్రా మధుసూదన్ కు ఈ ప్రాంతంపై ఏమాత్రం అవగాహన లేదని, అతని ప్రవర్తన కూడా సరిగా లేదన్నారు. అందుకే. స్థానికుడైన ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు.... కొత్తగా పార్టీలో చేరిన వారు తెలిపారు. వేమిరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు హాజరయ్యారు.

ఉదయగిరి అభివృద్ధి మేకపాటితోనే సాధ్యం

విశాలాంధ్ర-ఉదయగిరి :గత 40 సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది మేకపాటి కుటుంబమని మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. మరి పాడు మండలం కృష్ణాపురంలో నవోదయ పాఠశాల ఉదయగిరి పట్టణంలో ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయడంతో పాటు అనేక డిగ్రీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారని తెలిపారు సుమారు 200 కోట్ల విలువచేసే ఇంజనీరింగ్ కళాశాల భవనాలను మేకపాటి గౌతం రెడ్డి వ్యవసాయ కళాశాలకు అప్పజెప్పడం వారి దాన గుణానికి నిదర్శనమని అన్నారు ఆ కుటుంబంలో ఒకరైన మేకపాటి రాజగోపాల్ రెడ్డిని పరుష పదజాలంతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నుంచి 30 వేల మెజార్టీతో గెలవబోతున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వైసీపీ నాయకులకు కార్యకర్తలకు చాలా మాటలు వస్తాయని పురుష పదాలు ఉపయోగించేందుకు సంస్కారం అడ్డు రావడంతో అలాంటి మాటలు మాట్లాడకపోతున్న ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఆ మాటలు మాట్లాడాలని ఆనందు హెచ్చరించారు. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి మాజీ సర్పంచులు అక్కుల్ రెడ్డి మూలే సుబ్బారెడ్డి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

పోలింగ్ అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

నెల్లూరు సిటీ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సాధారణ ఎన్నికలనుజిల్లాలో ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ పోలింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారంనెల్లూరు నగరంలోని డికెబ్ల్యు కళాశాలలో ప్రిసిడ్కెంగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడిరగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా తరగతులను కమిషనర్ పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఈవీఎంలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి వుండాలన్నారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా ముందుగానే అన్ని సందేహాలు నివృత్తి చేసుకుని పోలింగ్‌కు సిద్ధంకావాలన్నారు. ఏమైనా సమస్యలుంటే ముందుగానే తమదృష్టికి తీసుకు రావాలన్నారు. జేసీ వెంట జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు. తొలుత నెల్లూరు విఆర్‌లా కళాశాలలో శిక్షణా తరగతులను డిఆర్వో లవన్న పరిశీలించారు.